గ్రామసభను బహిష్కరించిన తూంకుంట బాధితులు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: తూంకుంటలో కారిడార్ ఎలివేటెడ్‌రోడ్డు వస్తున్నందున 200 ఫీట్లరోడ్డుకోసం భూసేకరణలో భాగంగా రోడ్డులో భూములు కోల్పోతున్నవారి కోసం తూంకుంటలో గ్రామసభ ఏర్పాటుచేయగా స్థానికులు బహిష్కరిస్తున్నట్లు చెప్పి వెళ్లిపోయారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో తూంకుంట గ్రామసభను భూసేకరణ కోసం సంబంధిత అధికారులు గ్రామసభను ఏర్పాటుచేయగా అయితే తూంకుంటలో కారిడార్ ఎలివేటెడ్ రోడ్డు వస్తున్నందున కింద వందఫీట్ల రోడ్డు సరిపోతుందని, పైన వందఫీట్ల రోడ్డు వస్తున్నందున కింద వంద ఫీట్లరోడ్డు సరిపోతుందని స్థానికులు పలువురు స్పష్టం చేశారు. తూంకుంటలో వందఫీట్ల రోడ్డు సరిగ్గా చేయాలన్నారు. అయితే సికింద్రాబాద్ జెబిఎస్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ రోడ్డువరకు కారిడార్ ఎలివేటెడ్‌రోడ్డు, 200ఫీట్లరోడ్డువెడల్పుతో చేపట్టటానికి అధికారులు సర్వేలు,భూములు కోల్పోతున్న వారి వివరాలనుసేకరించటం జరిగింది. కింద వందఫీట్ల రోడ్డు సరిపోతుందని పలువురునాయకులు కె. ఈశ్వర్‌గౌడ్, జి.కృష్ణారెడ్డి, విక్రమ్‌గౌడ్, సుభాష్‌గౌడ్ వాపోయారు. జిల్లాభూసేకరణాధికారి శంకర్ కుమార్,తహసీల్దార్‌యాదగిరిరెడ్డి,మున్సిపల్‌కమిషనర్ఆర్.వెంకటగోపాల్,పలువురు హెచ్ఎండిఎ అధికారులు గ్రామసభలునిర్వహించగా, తూంకుంటగ్రామసభను మాత్రం స్థానికులు బహిష్కరించారు.

నేటి నుంచి టెన్త్ పరీక్షలు

-కట్టుదిట్టమైన చర్యలకు కలెక్టర్, ఎస్పీ, డిఈవో ఆదేశాలు

ప్రభాతవార్త, వికారాబాద్‌జిల్లా ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టెన్త్‌పేపర్ లీకేజీ తర్వాత పదోతరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. పరీక్షల నిర్వహణపై అధికార యంత్రాంగం కట్టుదిట్టమైనచర్యలు చేపడుతోంది. ఈసారిజిల్లాలో పదవతరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం చర్యలుచేపట్టింది. శుక్రవారంనుంచి పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో 12,903మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వారిలో 6,450మంది బాలురు, 6,453మంది బాలికలు ఉన్నారు. జిల్లాలో 69పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేశారు. ముఖ్య పరీక్షల నిర్వహణాధికారి, సహాయ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించారు. మాస్ కాపీయింగ్‌ను అరికట్టేందుకు ఫ్లయింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటుచేశారు. నిర్ణీత పరీక్షాసమయానికే నిఘాకెమెరాల పరిధిలో ప్రశ్నాపత్రాలను తెరవాలని ఆదేశించారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా విద్యాధికారి రేణుకాదేవి పరీక్షలనిర్వహణపై ఆదేశాలు జారీచేశారు.

సుదీర్ఘ విరామం తర్వాత 'కారుణ్య'ం

-16మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

లబ్దిదారులతో అధికారులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి: సుదీర్ఘ విరామం తర్వాత కారుణ్య నియామకాలు చేపట్టారు. సిఎం రేవంత్‌రెడ్డి సంకల్పంతో ఏళ్లతరబడి ఎదురుచూస్తున్న బాధితకుటుంబాలకు న్యాయంచేకూరింది. గురువారం జిల్లాలో 16 మందిని ఎంపికచేసి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. రవీంద్రభారతిలో లబ్దిదారులకు సిఎం చేతులమీదుగా నియామకపత్రాలు అందజేశారు. ఈమేరకు కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాలమేరకు లబ్దిదారులకు ఓ ప్రత్యేకబస్సును ఏర్పాటుచేసి వికారాబాద్‌నుంచి హైదరాబాద్‌కు తీసుకువెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగంచేస్తూ విధినిర్వహణలో కుటుంబపెద్ద మృత్యువాతపడితే ఆకుటుంబంలో ఒకరిని భర్తీచేయడాన్నే కారుణ్యనియామకం అంటారు. అయితే, జిల్లాలో విధినిర్వహణలో చాలా మంది ఉద్యోగులు మృత్యువాతపడినా గత ఐదారేండ్లుగా కారుణ్యంద్వారా భర్తీచేయలేక పోయారు. కుటుంబయజమాని తండ్రి/తల్లి/భర్త విధినిర్వహణలో చనిపోయినా ప్రభుత్వాలు స్పందించలేదు. తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని దరఖాస్తులు పెట్టుకున్నా ఫైళ్లు ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితంచేశారు. కానీ సిఎం రేవంత్ చొరవ తీసుకోవడంతో ముందువరసలో ఉన్న 16మందికి నియామకపత్రాలు అందజేశారు. వారిని పంచాయతీరాజ్‌శాఖలో వివిధ విభాగాలలో నియమించారు. ప్రభుత్వ టీచర్లుగా, రెవెన్యూ, పంచాయత్‌రాజ్ తదితరశాఖలలో కారుణ్యనియామకాలు చేపట్టనున్నారు. జిల్లాలో ఇంకా పలువురు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. పదోతరగతివరకు ఏజిల్లాలో అభ్యసిస్తే వారికి స్థానికత ఆధారంగా ఉద్యోగాలు కల్పించారు. భర్త వేరేజిల్లాలో విధులు నిర్వహిస్తూ అక్కడ మృత్యువాతపడినా ఆయన భార్య స్థానికత ఆధారంగా ఉద్యోగాలు ఇచ్చారు. కారుణ్యనియామాకాల్లో అవకాశాలు దక్కించుకున్న వారిలో చీకటిమర్ల సూర్యకృష్ణ, మునాగాలి వంశీకృష్ణ, కుర్వ సుశృల, కంది భరత్‌కుమార్, ఆర్.సుజాత, అలియా ఖాతూన్, రేష్మాబేగం కె.యుగంధర్‌రెడ్డి, అజిత్ శింధే, కిష్టనోళ్ల పావని, జెట్లపల్లి తేజాశ్రీ, కొట్రికె అపర్ణ, టి.నిఖిల్‌కుమార్, ఠాకూర్ ప్రశాంత్‌కుమార్, గంగారం నితీష్‌కుమార్‌రెడ్డి, ఎం.సాయి ప్రత్యూష ఉన్నారు.

ఎంపి రాజేందర్‌కు బిజెపినేతల ఘనసత్కారం

ఎంపి రాజేందర్‌కు గజమాల వేస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో ఈటల రాజేందర్ పోషించిన పాత్ర అనిర్వచనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను గురువారం ఆయన సన్మానించారు. శామీర్‌పేట్ సమీపంలోని ఎంపి ఈటల నివాసానికివెళ్లి శాలువాతో సన్మానించి గజమాల వేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణరాష్ట్రంలో బిజెపిని ఈటల నాయకత్వంలో అధికారంలోకితెచ్చేలా పనిచేయడానికి కాషాయసైనికులుగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రనాయకులు కాలేరు రామోజీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, నాయకులు జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, బట్టె లక్ష్మణ్‌రావు, కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంటలో క్యాబ్‌డ్రైవర్ల ఆందోళన

-కిలోమీటర్ రేట్లు పెంచాలని ఆందోళన

దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద క్యాబ్‌డ్రైవర్లు ధర్నాచేస్తూ ఆందోళన వ్యక్తంచేసిన దృశ్యం

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త: తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తావద్ద పలువురు క్యాబ్‌డ్రైవర్లు ఆందోళన వ్యక్తంచేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దొంగల మైసమ్మ చౌరస్తావద్ద రహదారిన క్యాబ్‌డ్రైవర్లు తమకు రేట్ పెంచాలని డిమాండ్‌చేస్తూ ఆందోళనకు దిగారు. అయితే ఆటోక్యాబ్‌ల వారి కన్నా కారుక్యాబ్‌ల రేట్లు తక్కువగా ఉన్నాయని దీంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు పేర్కొన్నారు. క్యాబ్‌డ్రైవర్ల జీవనవిధానం అయోమయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం క్యాబ్‌ల వారి ఏజెన్సీల నుంచి తగినరేట్లను నిర్ణయించి పెంచేవిధంగా చొరవతీసుకోవాలని పలువురు క్యాబ్‌డ్రైవర్లు కోరారు. ఆందోళన కార్యక్రమంలో పలువురు కారుడ్రైవర్లు పాల్గొన్నారు.

మహిళపట్ల అబ్కారీ పోలీసుల అసభ్య ప్రవర్తన

-వెళ్ళింది నాటుసారా తనిఖీల కోసమా...? మహిళలను చూడడానికా...?
-వివరాలు తెలిపేందుకు జంకిన అబ్కారి ఎస్ఐ

బషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: విధినిర్వహణలో ఉన్న అబ్కారీ పోలీసులు నాటుసారా తనిఖీలపేరుతో ఓమహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించినతీరు వికారాబాద్‌జిల్లా బషీరాబాద్ మండలపరిధిలోని మైల్వార్‌తండాలో చోటుచేసుకుంది. తండావాసులు తెలిపినవివరాలు ఇలాఉన్నాయి. మైల్వార్‌తండాకుచెందిన మోహన్ ఇంట్లో నాటుసారా తనిఖీలకువచ్చిన పోలీసులు దుర్బుద్ధిని ప్రదర్శించారని, ఇంట్లో ఉన్న మహిళతో అసభ్యకరంగా మాట్లాడినట్లు తండాప్రజలు పేర్కొన్నారు. పోలీసుల నీచపుమాటలువిన్న మహిళ భర్తకు,పోలీసులకుమధ్య వాగ్వివాదం జరిగిందన్నారు. అక్కడేఉన్న స్థానిక గిరిజనప్రజలు అధికారులతీరుపై మండిపడటంతో పారిపోయిన అబ్కారీ పోలీసులు అక్కడినుండి తిరిగి బుధవారం తెల్లవారుజామున ఐదుగంటలకువచ్చి గుట్టుచప్పుడుకాకుండా మోహన్‌తోపాటు అతనిభార్యను ఎత్తుకుపోయారని తండావాసులు పేర్కొన్నారు. వారి ఇంట్లో నాటుసారాలేకున్నా వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తండాప్రజలు తెలిపారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తండావాసులుకోరుతున్నారు. అబ్కారీపోలీసులవక్రబుద్ధి బయటపడుతుందని వారిని అకారణంగా అరెస్టుచేశారని గిరిజనవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కర్ణాటకనుండి నాటుసారా కొనుగోలుచేసి బషీరాబాద్‌మండలపరిధిలోని మారు మూలగ్రామాల్లో విక్రయాలుచేస్తున్న విషయంలో తనిఖీలుచేస్తుండగా మోహన్ అనేవ్యక్తి తమ సిబ్బందిపై కర్రతోదాడిచేసినట్లు అబ్కారీ ఎస్ఐ రవికుమార్‌తెలిపారు. మండలపరిధిలోని మైల్వార్‌తండా,వాల్యానాయక్‌తండాలో నాటుసారాతయారీ, విక్రయదారులను అదుపులోకితీసుకొని రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఆదివాసీ కృషిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ గిరిజనులు, ఆదివాసీలకు రాజ్యాంగహక్కులు కల్పించింది
-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మెజారిటీ తీసుకువచ్చి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడానికి మనమందరం కృషిచేయాలని, అప్పుడే ఇందిరా గాంధీ సూచించిన ఇరవైసూత్రాల కార్యక్రమం అమలవుతుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అనంతగిరిలోని హరిత రిసార్ట్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాస్థాయి ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రినిచేయడానికి కార్యకర్తలుగా ఎంత కష్టపడుతున్నారో తాను అంతకు రెట్టింపు కష్టపడతా నని అన్నారు. రాజ్యాంగంలో 5,6షెడ్యూల్‌లు ప్రత్యేకంగా గిరిజన ులకు, ఆదివాసీలకు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ గిరిజ నులు, ఆదివాసీలకు రాజ్యాంగహక్కుల ు కట్టబెట్టిందన్నారు. రిజర్వేషన్లు ఉపయోగించుకొని నేడు గిరిజ నులు విద్యా,ఉద్యోగరంగాలలో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. దానికి కారణం నాడు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం కల్పించిన రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు కారణమని అన్నారు. తాను రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పదవిలో ఉండటానికి కారణం భారతరత్న డాక్టర్ బిఆర్‌అంబేడ్కర్ దళిత,గిరిజన వర్గాలకు కల్పించిన రిజర్వేష న్లు మాత్రమేనని అన్నారు. ఈదేశంలో ప్రకృతిసంపదపై మొదటిహక్కు గిరిజనులదేనని, ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జమిందారీవ్యవస్థ రద్దు, ల్యాండ్‌సీలింగ్ యాక్ట్ తీసుకురావడంతో గిరిజనులకు భూములపై హక్కులు వచ్చాయని గుర్తుచేశారు. అప్పటివరకు వ్యవసాయ కూలీలుగా బతుకుతున్న గిరిజనులు భూములకు యజమానులు అయ్యారని పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 25లక్షల ఎకరాలభూములు దళితులు,గిరిజనులకు పంచి వాటిపై హక్కులు ఇవ్వబడ్డాయని తెలిపారు. 1976లో లంబాడీలు, ఎరుకల, యానాదిలను ఎస్టీజాబితాలోచేర్చి వారి అభ్యున్నతికి ఇందిరాగాంధీ తోడ్పడ్డారని గుర్తుచేశారు. యుపిఏ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన నూతన అటవీచట్టంతో అత్యధికలబ్దిపొందింది గిరిజనులేనని అన్నారు. 2007లో ఈచట్టం అమలులోకి వచ్చిందని, తద్వారా లక్షలాదిమంది గిరిజనులకు సాగుచేసుకుంటున్న అటవీ,పోడుభూములపై అటవీ పట్టాలు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో గిరిజనుల అభివృద్ధికోసం 17వేల 167 కోట్లు కేటాయింపు జరిగిందని, రాజీవ్ యువ వికాసంపథకంలో ట్రైకార్‌ద్వారా నిరుద్యోగ గిరిజన యువకులకు ఉపాధి కల్పించడానికి ఒక్క ఏడాదికి 1360కోట్లరూపాయలు కేటాయించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో 545కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్‌ప్రభుత్వంలో అన్నీ కాగితాలమీదనే ఉండేవి. తాండాల ను గ్రామ పంచాయతీలుగాచేశారు. కానీ అభివృద్ధి ఏమీచేయలేదన్నారు. గిరిజనులహక్కులు కాపాడేది, వారి అభివృద్ధికి కృషిచేసేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనన్నారు. ఈసమావేశంలో ట్రైకార్‌చైర్మన్ బెల్లయ్యనాయక్, ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు విక్రాంత్ బురియా, ఆదివాసీ కాంగ్రెస్ కన్వీనర్ రాహుల్‌బల్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌నాయక్, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 20, ప్రభాతవార్త: పదవతరగతి పరీక్షలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లుచేసామని, ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా అత్యంతజాగ్రత్తగా ఈపరీక్షల ు నిర్వహించాలని, ఎట్టిపరిస్థితుల్లోకూడా పరీక్షాకేంద్రంలోనికి సెల్‌ఫో ను అన ుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తనఛాంబర్‌నుండి జిల్లాలోని తహసీల్దారులు, ఎంపిడివోలు, ఎంఈఓలు, 10వతరగతి పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, పోలీస్‌స్టేషన్ కస్టోడియన్‌లకు జూమ్‌మీటింగ్ ద్వారా పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పరీక్షాకేంద్రం వద్ద 144 సెక్షన్‌ను కట్టుదిట్టంగా అమలుచేయాలని, సమీపంలోగల జిరాక్స్ సెంటర్‌ల ు మూసివేయాలని, పరీక్షాకేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేసి, విద్యార్థుల ను పూర్తిగా తనిఖీచేశాకే లోపలికి అ నుమతించాలని తెలిపారు. పరీక్షాకేంద్రాలకు ఇన్వి జిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను తీసుకొని రావడానికి వీల్లేదని, పరీక్షలు జరిగినన్నిరోజులు ఎలాంటి సెలవుల్లో వెళ్లరాదని, పదవతరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈసమావేశంలో అదనపుకలెక్టర్ లింగ్యానాయక్, విద్యాశాఖాధికారి రేణుకాదేవి

నూతన బస్సులు ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే

పరిగి మార్చి 20, ప్రభాతవార్త: వికారాబాద్‌జిల్లా, పరిగి ఆర్టీసీడిపోలో ఐదునూతనబస్సులను డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు.. పరిగి-షాద్‌నగర్ రెండుబస్సులు, పరిగి-మహబూబ్‌నగర్ రెండుబస్సులు, పరిగి-హైదరాబాద్ వరకు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలుగ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు.. అనంతరం సమావేశంలో తెలంగాణరాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత, 42శాతం బిసిరిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదంతెలిపిన సందర్భంగా, దేశంలో మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణచేపట్టిన సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బిసి,ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేని సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్యేనిధుల నుండి బస్‌బేస్, టాయిలెట్స్, సిసిరోడ్లు నిర్మించామని, ఇప్పటికే మొత్తం17బస్సులు మంజూరుచేయించామని, రెండునెలల క్రితం 4బస్సులను ప్రారంభించడం జరిగిందని, ఐదుబస్సులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. పరిగిప్రాంత అభివృద్ధిలోభాగంగా కొత్తచెరువు పునర్నిర్మాణానికి శంకుస్థాపనచేసామని, పరిగి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులుకేటాయించడం చాలాసంతోషంగా ఉందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులను ఆహ్వానించి ప్రాజెక్టు నిర్మాణానికి తొందర్లోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఐదులక్షలమందికి ఉపాధికల్పనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసంపథకాన్ని సిఎం ప్రారంభించారని, చైతన్యం ఉండి ఆసక్తిగలవారికి రూ.4లక్షల వరకూ అందిస్తామన్నారు. ప్రతి

నూతన ఆర్టీసీబస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నియోజకవర్గానికి 4వేల నుంచి 5వేలమందికి ఉపాధి కల్పించేలా ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. వికారాబాద్-పరిగి కృష్ణా రైల్వేలైన్ సర్వే పూర్తయిందనితెలిపారు.ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42శాతంరిజర్వేషన్లు చారిత్రాత్మకమని, రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా లబ్దిపొందుతారన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్‌వన్ అధ్యక్షుడు పార్థసారథిపంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, డిసిసి ప్రధానకార్యదర్శి హనుమంతుముదిరాజ్, వైస్‌చైర్మన్ అయూబ్, పరిగిపట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, బ్లాక్ అధ్యక్షులు భరత్‌కుమార్, దోమమండలాధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి పూడూరుమండల అధ్యక్షుడు సురేందర్‌ముదిరాజ్, చౌడాపూర్‌మండల అధ్యక్షుడు అశోక్, సీనియర్‌నాయకులు రాఘవేందర్‌రెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలేవీ...?

-అధికారులు అమ్ముడుపోయారని విమర్శలు
-సమాచారం అందిస్తున్న వారి పేర్లను అక్రమార్కులకు చెబుతున్న అధికారులు

బషీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: ప్రజాసేవకై ఎల్లప్పుడూ కార్యాలయంలో ఉండి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందిస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని సత్యహరిశ్చంద్ర మాటలు పలికిన అధికారులు నీతిమాలిన పనులుచేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల వ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒకగ్రామంలో అక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు చోద్యంచూస్తునే ఉన్నారు. ఇటీవలే దామర్చెడ్‌గ్రామంలో అక్రమంగా మొరం మట్టి తవ్వుకున్న విషయంపై బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్ స్పందించి అక్రమార్కులపై జరిమానావిధించి కేసులు నమోదుచేస్తామన్న తహసీల్దార్‌మాటలు నీటిమూటలేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అపహాస్యం పాలు కాకుండా వారివారి ఉనికిని కాపాడుకోవాలని విద్యావంతులు కోరుతున్నారు. లక్షల్లో జీతాలు ఉన్నప్పటికీ అక్రమార్కులు ఇచ్చే అవినీతి సొమ్ముకు అధికారులు అమ్ముడుపోయి చర్యలకు వెనకడుగువేస్తున్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. ఇదిలాగే కొనసాగితే మండలంలో ప్రతి ఒక్కరు అక్రమాలకు పాల్పడి ప్రభుత్వసొమ్మును విచ్చలవిడిగా దోచేసి నయానోభయానో అధికారుల చేతిలోపెట్టి శిక్షలను తప్పించుకునే రోజులనుసైతం అధికారులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు చర్చించుకోవటం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ఇది చరిత్ర మరువని రోజు

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 20, ప్రభాతవార్త: ప్రతిపౌరుడు సింహంలా ముందుకుదూకి తెలంగాణ కలను సాకారం చేశారు. కాంగ్రెస్‌పార్టీ మొదటినుంచి ప్రజల పక్షాన నిలబడింది. మాదిగలహక్కులకోసం శాయశక్తులాకృషిచేసింది. దానిఫలితమే వర్గీకరణతీర్మానం.. ఇది చరిత్ర మరవని రోజు. ఇకముందు ప్రతిమాదిగ రారాజు అవుతాడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్వేగంగామాట్లాడారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ,కొమ్ము కృష్ణ, కెకె కృష్ణ,కర్రోళ్ల సురేందర్,జాంగారి రవి,ఎర్రోళ్ల జగన్,సింగపాగ అనిల్‌కుమార్, లింగారం యాదయ్య, నాగి సాయిలు, బొరిగెనరేందర్,అంతయ్య,జక్కనిరవి,పద్మారంఅశోక్,పద్మారం నర్సింహులు,రజిత,సింగపాగజంగయ్య, జాంగారి జంగయ్య, చిన్నంతగారి ప్రభు, చిన్నంతగారి కృష్ణ, శివ, భీమయ్య, దుర్గని శ్రీను, కావలి యాదయ్య, ప్రసాద్, తొండుపల్లి దర్శన్, సింగపాగ రవి కుమార్, నోకియా, జంగయ్య, బాల్‌రాజ్, రాము, కృష్ణయ్య, బైరంపల్లి కృష్ణ, నర్సింహులు, రమేష్, దర్శన్, వెంకటేష్, స్థానిక నేతలు బాబర్ అలీఖాన్, అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, జమ్మద్‌ఖాన్, అగ్గనూరు బస్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, విజయ్‌కుమార్ రెడ్డి, ముబారక్, డాకం మనీష్, మార్గం రాజేష్, అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

హత్యకేసులో ఇద్దరు నిందితులు రిమాండ్

-ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి

పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం హన్మాపూర్‌లో బుధవారం తెల్లవారుఝామున జరిగిన హత్యకేసులో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..హన్మాపూర్ గ్రామానికి చెందిన బక్కని వెంకటేష్ అనే వ్యక్తి రక్తపుగాయాలతో మృతిచెంది ఉన్నాడని వాళ్ళతమ్ముడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేయగా అతడు అనుమానం ఉందని చెప్పినవిధంగా అతనిభార్య, తల్లిని విచారించగా రోజూ మద్యంతాగివచ్చి గతకొన్నిసంవత్సరాలుగా వెంకటేష్ అనే వ్యక్తి అతనిభార్య సబితను, తల్లిలక్ష్మమ్మను వేధింపులకు గురిచేస్తూ నిత్యం టార్చర్ పెట్టేవాడు, మంగళవారం అర్ధరాత్రిదాటిన తరువాత ఎప్పటిమాదిరిగానే మద్యంతాగివచ్చి వారిద్దరికి టార్చర్‌పెట్టాడు. అట్టిటార్చర్ భరించలేక ఇంట్లో ఉన్న రెండు ఐరన్‌రాడ్లను తీసుకొని చెవివెనుకభాగంలో బలంగా కొట్టడంతో వెంకటేష్‌కు తీవ్రంగా గాయాలై మరణించాడు. చంపాలనే అతడిపై దాడిచేశామని నేరం ఒప్పుకోవడంతో వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించడమైందని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

ఘర్షణలో మహిళకు గాయాలు

-పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

నందిగామ, మార్చి 20, ప్రభాతవార్త: రెండుకుటుంబాల మహిళలమ

రోగులకు పండ్లు పంపిణీ

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, మార్చి 20. ప్రభాతవార్త ః మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం మేడ్చల్‌లో బిజెపి నాయకులు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విదంగా మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ శివారులోని ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కట్ చేయించారు. ఆనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కాగా ఈటల పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, దేశ ప్రధాని నరేంద్రమోదీలు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఎక్స్ వేదికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నందారెడ్డి, మేడ్చల్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ మున్సిపాల్ మాజీ అధ్యక్షుడు అంజనేయులు, నాయకులు ప్రేమ్‌దాస్, అర్జున్ బాబు, పుష్పలతరెడ్డి, బాబు, నాగరాజు, భిక్షపతి, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

మేడ్చల్, మార్చి 20. ప్రభాతవార్త ః మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని మునీరాబాద్ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు బిజెపి నాయకులు
పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడువిక్రంరెడ్డి, జిల్లానాయకులు శ్రీనాథ్‌రెడ్డి, జగన్ గౌడ్, మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణాగౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు అర్జున్ బాబు, శ్రీనివాస్ గౌడ్, రాఘవరెడ్డి, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు. 20ఎండిసి02ః మునీరాబాద్‌లోని పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్,మార్చి 20. ప్రభాతవార్త ః ఆర్టీసీలో ప్రయాణికులు ఎదుర్కోంటున్న సమస్యలను సత్వర పరిష్కారం కొరకు నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు సాయంత్రం 4 గంటల నుండి 5గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రయాణికులు సమస్యలను, సూచనలను 9959226152 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న రాంరెడ్డి, పాపిరెడ్డి తదితరులు

విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. చదువులతల్లి సరస్వతీదేవి విగ్రహానికి పూలమాళ వేసి పూజ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన జాతీయభావం, దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సర్కారు బడులలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని శ్రద్ధగా చదువుకొని ఉత్తమ ఫలితాలను పొందాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో డిసిఈబి కార్యదర్శి సురేశ్, ఇంచార్జ్ ఎంఈఓ శ్రీధర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డితో పాలు పలువురు ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌సివర్గీకరణ బిల్లు ఆమోదంపై ఎంఆర్‌పిఎస్ హర్షం

సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: ఎస్‌సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశ్ అన్నారు. ఘటకేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. గత ఏడాది ఆగష్టు 1వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ఎస్‌సీ వర్గీకరణకు చేస్తామని హామీ ఇచ్చిన మేరకు వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమోదించారని హర్షం వ్యక్తం చేశారు. ఎస్‌సీలను 59 ఉపకులాలుగా వర్గీకరణ చేసి 3 గ్రూపులుగా చేసి ప్రవేశపెట్టిన బిల్లుకు అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా మద్దతు తెలుపడం హర్షదాయకమన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ బక్కని నర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మినారాయణ, నాయకులు నల్లగారి నర్సింహ్మ, నాగులపల్లి శ్రీనివాస్, మోటుపల్లి శ్రీనివాస్, మన్నె నర్సింగ్‌రావు, కప్పరగళ్ల మహిపాల్, ఉద్యోగ నాయకులు చిలుగూరి సత్యనారాయణ, తోక మల్లేశ్, మొల్గురం ఎల్లేశ్, ఏలూరు శ్రీనివాస్, ఎడ్ల బాలయ్య, కడమంచి రమేశ్, బొడ్డు నర్సింగ్‌రావు, కడుపొల్ల సుధాకర్, తిక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు పాలాభిషేకం

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త:
రాష్ట్ర అసెంబ్లీలో ఎస్‌సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఘటకేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మొల్గురం నరేందర్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. జాతీయ నాయకులు సగ్గు శివకుమార్, ఏనూతల నాగేశ్, మధు, జగదీష్, జగన్, అంజనేయులు, శ్రీనివాస్, సుధాకర్, మోహన్‌రావు ం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు క్రిష్ణమాదిగ పోరాటం చిరస్మరణీయం

మడికట్టు గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద క్రిష్ణామాదిగ చిత్ర పటానికి పాలభిషేకం చేస్తున్న ఏమ్మార్పిఎస్ నాయకులు

న్యాలట గ్రామ ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు గణేష్

చేవెళ్ళ,మార్చి 20,ప్రభాతవార్త:ఎమ్మార్పిఎస్ అద్యక్షుడు క్రిష్ణామాదిగచేసిన పోరాటం చిరస్మరణీయమని న్యాలట్ర గామఎమ్మార్పిఎస్ అద్యక్షుడు గణేష్ అన్నారు.గురువారం చేవెళ్లమండలం మడికట్టు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులర్పించి, పద్మశ్రీ మంద క్రిష్ణా మాదిగ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా న్యాలట గ్రామ ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ సామాజిక ఉద్య మాల సూర్యుడు, ప్రజానాయకుడు మంద క్రిష్ణా మాదిగ మాదిగల అత్మగౌరవంను కాపాడిన మహానాయోదుడన్నారు. మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాట ఫలితమే ఎస్సీ రిజర్వేషన ్బిల్లుఅన్నారు.్ కేంద్రరాష్ట్రప్రభుత్వాలను వర్గీకరణకు అనుకూలంగామాట్లాడే వ్యవహరించే అనివార్య పరిస్థితులనుఅలుపెరుగని పోరాటం ద్వారాకల్పించి, తెలంగాణరాష్ట్ర శాసనసభలోబిల్లునుసాకారం చేసుగ్లిగామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ విద్యా వంతులకు ఎంతో మానసికదైర్యం కొండంతఆశాజీవితాల పైకలిగిందన్నారు.

మూడుదశాబ్దాలుగా ఎమ్మార్పిఎస్‌చేసిన సామాజిక పోరాటంకు సహకరించిన వారికిదన్యావాదాలు తెలిపారు.న్యాలనాగేష్, గోవర్ధన్,అశోక్‌డి.నాగేష్, గన్నారం జశ్వంత్, ప్రకాష్, డి.హరిష్ డి.శేఖర్, ఎన్.్ కిష్టాకుమార్, ఎన్.శ్రీధర్, ఎన్,డి. మొగులయ్య, యాదయ్య, శంకరయ్య, వెంకటయ్య, సిద్దార్ధ, దన్నారం జశ్వంత్ పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, మార్చి 20, ప్రభాతవార్త: ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారం భం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీ ర్ణత సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని కరస్‌గుత్తి గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కళాశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 20లక్షల నిధులతో సిసి రోడ్డు వేయించడంతో పాటు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలకు గురికాకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, అందుకు ప్రిన్సిపల్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించాఉ. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను ఆర్జించాలని సూచించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం...

మండలకేంద్రమైన నాగల్‌గిద్దలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్‌రావుపాటిల్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, తహసీల్దార్ శివ కృష్ణ, ఎంఈఓ మన్మదకిశోర్, ఎస్ఐ సాయిలు, యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు సచిన్‌పాటిల్, అనిల్‌పాటిల్, నారాయణజాదవ్ పాల్గొన్నారు.

మరోసారి ప్రజలను మోసి చేసిన కాంగ్రెస్

-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ

జహీరాబాద్, మార్చి 20, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తో పేదలకు దక్కింద గుండుసున్నా అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ఎద్దేవ చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన 6 గ్యారంటీలకు మంగళం పాడారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలన్నింటికి గోవింద పాడారని ప్రభుత్వంపై మండి పడ్డారు. బిఆర్ఎస్ హయాంలో చేనేత కార్మికులకు రూ. 1200 కోట్లు కేటాయిస్తే కాంగ్రెస్ రూ. 300 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంద న్నారు. ఆటోల గురించి ప్రస్తావన లేదని, గొల్లకురుమల పట్ల బడ్జెట్‌లో ప్రస్వాతనే లేదని, ముదిరాజ్‌ల గురించి ముచ్చటించలేదని, వైన్ షాపుల్లో 25 శాతం రిజర్వేసన్‌లు గౌడన్నలకు ఇస్తామని హామి చేసిన ఆ మాటేమరిచారని, దళితులను మోసం చేశారని మండిపడ్డారు.

10 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఇవో

సిర్గాపూర్, మార్చి 20, ప్రభాతార్త: ఈ నెల 21 నుంచి ప్రారంభం అయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 167 మంది, కడ్పల్ పరీక్ష కేంద్రంలో 179 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. వినిర్వహిస్తారన్నారు. సిర్గాపూర్ పరీక్ష కేంద్రం సిఎస్‌గా యం లక్ష్మణ్, డిఓగా యం మహేశ్వర్, కడ్పల్ సిఎస్‌గా వెంకటేశం, డిఓగా బి రమేష్‌లు వ్యవహరిస్తారన్నారు.

వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

పావన్నపేట, మార్చి 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్లాపూర్ లో రైతులు సాగుచేసుకుంటున్న వరి పంటలనువ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల, మండల వ్యవసాయాధకారి నాగమాధురిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటకు అగ్గి తెగులు,కాండంతొలిచే పురుగు సోకినట్లు గుర్తించామన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లాజోల్, బెబ్యుకొనాజోల్ మందు, కాండం తొలిచే పురుగు నివారణకు టెట్రానిలి ప్రోల్ మందులను వాడాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఏఈఓ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.

10 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఇవో

మనూర్, మార్చి 20, ప్రభాతవార్త: మండల కేంద్రంలో నిర్వహించే10వ తరగతి వార్షిక పరీక్షలను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ శెట్కార్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.మనూర్‌లోని పరీక్ష కేంద్రంలో మండలంలోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 10 విద్యార్థులు పరీక్షలు రాస్తారని వివరించారు. 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, 10 మంది ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తారన్నారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

-ఎంఈఓ శంకర్ రాథోడ్

అత్తాపూర్ మార్చి20,ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.గురువారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాలను ఎంఈఓ శంకర్ రాథోడ్ తనిఖీ చేశారు.అనంతరం సంబంధిత కేంద్రాల వద్ద ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలుచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. పరీక్షల నిర్వహణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని కేంద్రాలలోవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్నిమౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ మండలంలో 5004 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారనిపరీక్షఉదయం9:30 గంటలకి మొదలవు తుందని కేవలం 5 నిమిషాల గ్రేస్ పిరియడ్ ఉంటుందని తెలిపారు.పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని తెలిపారు.

ఎస్ఎస్‌సి పరీక్ష ఏర్పాట్లను పరిశీలించిన డిఈఓ

అత్తాపూర్ మార్చి20,ప్రభాతవార్త :శివరాంపల్లి పాఠశాలలో ఎస్ఎస్‌సీ పరీక్ష ఏర్పాట్లను పరిశీలించిన రంగా రెడ్డి డిఈఓ సుశీంద్ర రావు. తేది. 21..3.2025 శుక్రవారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది రాకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా మంచినీటి సౌకర్యం, ప్రతి రూములో ఫ్యాన్ లు, తగిన పర్నిచర్, లైట్స్ లు ఏర్పాట్లు చేయాలని కోరారు. పరీక్షలకు సీటింగ్ ఆరెంజ్ మెంట్స్ పరిశీలించారు. తరువాత సిపిఎస్ ప్రైమరీ శివరాంపల్లి పాఠశాలకు వెళ్లి తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడడం, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశాడు.డిఈఓ వెంట హెచ్ఎం కిషన్ నాయక్,రాజేంద్రనగర్ జోనల్ సెక్రటరీ గాంగ్య నాయక్, సుదర్శన్, జంగయ్య, నర్సింహా చారి,వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



పరీక్షా సామాగ్రి అందజేస్తున్న జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్, యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు

యాచారం మార్చి 20 ప్రభాతవార్త.. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలనీ జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కావాల్సిన పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడుతూ..పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లి తండ్రుల, ఉపాధ్యాయుల,పాఠశాల ఆకాంక్షలకు అనుగుణంగా వారి యొక్క జీవిత లక్ష్యాలను సాధించుటకు పదవ తరగతి పరీక్షలు తొలి మెట్టుగా విజయం సాధించాలని పేర్కొన్నారు. పరీక్షలు సమీపిస్తున్న వేళా విద్యార్థులు ఎవరు మానసిక ఆందోళనకు గురి కావొద్దని ప్రశాంతతో, ఏకాగ్రతతో చదువుకుని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ పరీక్షలకు సన్నద్ధం అవ్వాలని సూచించారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదని ,అందులో ప్రతిభకనబరిచి లక్ష్యయ సాధనకు మార్గం సుగమం చేసుకోవాలని ఆశించారు. పరీక్ష సామగ్రి అందజేయుటలోసహకరించినటువంటి యూత్ వ్యవస్థాపకులు మరాటి యాదయ్య (టీచర్) కుటుంబానికి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసినటువంటి జై భీం యూత్ కు ప్రధానోపాధ్యాయులు శాస్త్రి ం యూత్ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కిషన్, వెంకటేశం,అలాగే జై భీం యూత్ కార్యవర్గ సభ్యులు తెలగమల్ల ప్రశాంత్, పంబాల శివాజీ,చెట్టిమల్ల శ్రీనాథ్,భూపతిగౌతమ్ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజేందర్‌కు మహీపాల్‌రెడ్డి సన్మానం

ఎంపీ రాజేందర్‌ను సన్మానిస్తున్న మహిపాల్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 20, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను గురువారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి-రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఓఆర్ఆర్ నుంచి నాయకులు కలిసి పూడూర్ సమీపంలోని ఈటల నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఈటల మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మహిపాల్‌రెడ్డి ఆకాక్షించారు. నాయకులు కాలేరు రామోజీ, విక్రా ంత్‌రెడ్డి, లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రాములు, శ్రీధర్, రాము, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపి ఈటల రాజేందర్ కోసం రత్నాలయంలో పూజలు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ కోసం శామీర్‌పేట మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామికి పూజలు చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూజలు చేశారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పుట్టిన రోజును పురస్కరించుకుని రత్నాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ర్యాలీగ శామీర్‌పేట సమీపంలోని ఎంపి నివాసంకు వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్‌తో పాటు మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ వైస్‌ఎంపిపి వి.హృదయ్‌కుమార్, జిల్లా నాయకురాలు హైమారెడ్డి, శామీర్‌పేట ఉమ్మడి మండల బిజెపి నాయకులు పి.నర్సింహ్మారెడ్డి, ఎం.అశోక్, బి.వెంకటేశ, వి.సుదర్శన్, డి.మైసయ్య, సునీతానాయక్, డి.పవన్, బి.శివ, తాడెం కుమార్, జి.శరత్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, ఎన్.అశోక్, రాజిరెడ్డి, పి.కుమార్‌గౌడ్, నరేందర్‌రెడ్డి నాని, నల్ల బాబు, తేజకాంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరి జీవితంలో వెలుగులు

రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమామహేశ్వరి రెడ్డి

అత్తాపూర్ మార్చి20,ప్రభాతవార్త : రక్తదానంతో మరొకరి ప్రాణాలను కాపాడుకోవచ్చని ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని రాష్ట్ర బిజెపి మహిళ నేత ఉమా మహేశ్వరి రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ఆమె కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విత్రా వ్యాలంటరీ బ్లెడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ఉమామహేశ్వరి రెడ్డి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.....రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని పేర్కొన్నారు. రక్తదానంతో మరో వ్యక్తి జీవితంలో వెలుగులు నింపుచ్చాని అన్నారు.

రాజ్‌భూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు

అత్తాపూర్ మార్చి20, ప్రభాతవార్త :

రంగారెడ్డి రూరల్ బీజేపీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు పలువురు కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఆయనను కలిసివారిలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ , జోగి రవి, డి. సత్యనారాయణ ముదిరాజ్, బొక్క బాల్ రెడ్డి, సాబాధ విజయ్ కుమార్, నారట్ల జగన్, కాకులారం కృష్ణ, నల్లింగ్ రమేష్, కే. కిరణ్ చారి, శంకర్, అనిల్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

సిఐటియు నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మేడ్చల్ జిల్లా సిఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ధర్నా చేశారు. సిఐటియు,ఆ కార్మికుల యూనియన్ వారు ధర్నా నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల (సిఐటియు) యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రేమలత ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10వేల రూపాయల వేతనం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపిందని దాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కోడిగుడ్లు బిల్లులు 8నెలల నుంచి, 3నెలల వేతన బకాయిలు ఉన్నట్లు వారు వివరించారు. వంట కోసం గ్యాస్‌ను పాఠశాలకు ఉచితంగ ఇవ్వాలన్నారు. ఈ నెల 24న ఇందిరాపార్కు వద్ద ధర్నా ఉందని అందరు

పాల్గొని విజయవంతం చేయాలని ఉన్నికృష్ణన్, ప్రేమలత లు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 15నెలల అవుతున్నా మధ్యాహ్న భోజన కార్మికులను పట్టించుకోక పోవటం అన్యాయమన్నారు. ఆతరువాత కలెక్టరేట్‌లో ఎఒరాంమోహన్‌కువారువినతిపత్రాన్ని అందజేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణన్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, మధ్యాహ్న బోజనం యూనియన్ నాయకులలోవిజయలక్ష్మి,భాగ్య,మంజు

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

రెండు పరీక్షా కేంద్రాలు 7 పాఠశాలలు,486విద్యార్థులు-అరగంట ముందే పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు -పరీక్షా సమయానికి 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతి -ఎంఈఓ హరిలాల్

పరీక్షా సమయానికి 5 నిమిషాలు ,ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతి

బొంరాస్‌పేట్,మార్చి 20, ప్రభాతవార్త: నేటి నుండి వచ్చే నెల4 వరకు జరుగ ఎన్నపదిపరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లూ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి హరిలాల్ తెలిపారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పది పరీక్షలకు గా ను జిల్లా విద్యా శాఖాధికారి రేణుకా దేవి ఆదేశాల మేరకు బొంరాస్ పేట్ మండల కేంద్రం లో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసినట్టు తెలిపాడు.ఈ రెండు పరీక్షా కేంద్రాల ఏ,బీ సెక్షన్ లుగా విభజించగా వీటి పరిధి లో ఏ సెక్షన్ లో 260 బీ సెక్షన్ లో 226 మంది విద్యార్థులు మొత్తం 486 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు కా నున్నట్లు ఆయన తెలిపాడు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఈ రెండూ పరీక్షా కేంద్రాల పరిదిలో జడ్పీ హెచ్ ఎస్ బొంరాస్‌పేట్, జడ్పీహెచ్ ఎస్ చౌదర్ పల్లి, జడ్పీ హెచ్ ఎస్ హకీంపేట్, జడ్పీహెచ్ ఎస్ దుద్యాల, ఎం పి హెచ్ ఎస్ రేగడి మైల్వార్,గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బొట్లోని తాండ మహాత్మాగాంధీ బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాల భురహా న్పూర్ విద్యార్థులు పరీక్షలు వ్రాయ నున్నట్టు ఎంఈఓ తెలిపాడు. రెండు పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 నుండి మధ్యహ్నం 12:30 వరకు జరిగే పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు గా ను ఇద్దరు చీఫ్ సూపరెండెంట్ల ఏ, ఇద్దరు డిపార్ట్ మెంట్ అధికారుల ఏ,24 మంది ఇన్విజిలెటర్ల ఏ జిల్లా విద్యాశాఖాధికారులు నియమించినట్టు ఎంఈఓ తెలిపాడు. మాస్ కాపీయింగ్ కు తావు లేకుండ పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపాడు.విద్యార్థులతో పాటు సిబ్బంది కి సైతం పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ చేతి గడియారం తదితర ఎలక్ట్రానిక్ వస్తువుల ఏ నిషేధించినట్టు ఎంఈఓ తెలిపాడు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు వెళుతురుకై ట్యూబ్ లైట్లు ఉక్కపోత లేకుండా ఫ్యాన్లు, తాగు నీరు, ఆరోగ్య సమస్య తలెత్తితే వైద్య సదుపాయం ఇలా ఎలాంటి ఇబ్బందితలెత్త కుండా విద్యార్థులకు వసతి సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు ఎంఈఓ తెలిపాడు.పరీక్షా కేంద్రాల వద్దకు అరగంట ముందే విద్యార్థులు చేరుకోవాలని అయిదు నిమిషాలు ఆలస్యమైనాకూడ పరీక్షాకేంద్రాల్లో కి విద్యార్థులు ఏ అ నువ ఎతిస్తామని ఎంఈఓ తెలిపాడు.ఎస్సై రహూఫ్ ఈ నెల 21 ండి వచ్చే నెల 4 వ తేది వరకు జరిగే పది పరీక్షా కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం లో 144సెక్షన్ అమలులో ఉంటుదని స్థానిక ఎస్సై రహూఫ్ తెలిపాడు.విధిగా జిరాక్స్ సెంటర్‌లతో పాటు ఇతర వ్యాపార సముదాయాలు సైతం మూసి వేయాలని ఎస్సై ఆదేశించాడు.

పదోవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ఇన్విజిలేటర్లుతో సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి చంద్రప్ప

కోట్‌పల్లి,మార్చి 20,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నుంచి జరిగే పదోవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. గురువారం నాడు అయన విలేకర్లుతో మాట్లాడారు. కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యాప్తంగా 187, మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 68, కేజీబీవీ పాఠశాల నుంచి 45,మంది ఎన్నారం పాఠశాల నుంచి 3, మంది రాంపూర్ పాఠశాల నుంచి 16, మంది బార్వాద్ పాఠశాల నుంచి 28, మోత్కుపల్లి పాఠశాల నుంచి 27, మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగతుందన్నారు.విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ముందగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రానికి ఏవరు కుడా సెల్‌ఫోన్ తీసుకరావద్దన్నారు. చీఫ్ సూపర్‌డెంట్, ఆఫీసర్‌గా శంకర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ హరిచంద్ర, పోలీసు డిపార్టుమెంట్, పోస్టల్, ఏఎన్‌ఏం, 10, మంది ఇన్విజిలేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు కుడా ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 21,న శుక్రవారం నాడు తెలుగు, 22న, హిందీ, 24, నాడు ఇంగ్లీష్, 26న, మ్యాథ్స్, 28న, ఫిజికల్‌సైన్స్, 29న, బైలోజికల్‌సైన్స్, ఏప్రిల్ 2న, సోషల్ స్టడీష్, పరీక్షలు నిర్వహిస్తున్నామని పరీక్షలు ఉదయం 9;30 నుంచి మధ్యాహ్నం 12;30వరకు నర్వహించడం జరగుతుందని పరీక్ష కేంద్రాల వద్ద 144, సేక్షన్ విధించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

మోత్కుపల్లి లో ఉచిత వైద్య శిబిరం

ఉచిత వైద్యం శిబిరం నిర్వహించనున్న డాక్టర్లు

కోట్‌పల్లి,మార్చి 20,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో మమత ఆకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హస్పటల్ బాచుపల్లి హైదరాబాద్ వారిచే ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నాడు ఉదయం 9,గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు రక్త పరీక్షలు ఆపరేషన్లు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని కారోబార్ అశోక్ తెలిపారు. సాధారణ వైద్య విభాగం, శస్త్ర చికిత్స విభాగం, స్త్రీల జబ్బులు, కాన్పుల విభాగం, పిల్లల వైద్య విభాగం, కంటి వైద్య విభాగం, చెవి ముక్కు గొంతు విభాగం, ఆడియాలజిస్టు,స్పిచ్ థెరపిస్టు, ఎముకల, కీళ్ళ వైద్య విభాగం, శారీరక వ్యాయామ వైద్య విభాగం, మనసీక వైద్య విభాగం, క్షయ,చాతీ జబ్బుల విభాగం, ఎక్స్ రే విభాగం,రేడియాలజీ, మత్తుమందు విభాగం, చర్మ, సుఖవ్యాధుల విభాగం,లకు అన్నిరకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి మందు ఇవ్వడం జరుగుతుందన్నారు, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

అయ్యప్ప దేవాలయానికి విరాళాల వెల్లువ



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న నాట్కో ప్రతినిధులు

నందిగామ మార్చి 20 ప్రభాతవార్త: మండల కేంద్రమైన నందిగామలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులకు నాట్కో పరిశ్రమ రూ 5 లక్షలు విరాళం అందజేశారు. గుడులకు, బడులకు , ఆసుపత్రులకు ప్రాధాన్యతనిస్తూ సమాజసేవలో వికసిస్తున్న నాట్కో పరిశ్రమ యాజమాన్యానికి అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలుపుతూ ఆ సంస్థ ప్రతినిధులు సదాశివరావు, మేకగూడ నాట్కో హెచ్ఆర్ మేనేజర్ సత్యనారాయణ, సాంబశివరావు లను సన్మానించారు. నందిగామ అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి ఆలయానికి రూ. 2 లక్షల21 వేలు అందజేశారు. అంతి రెడ్డి గూడ గ్రామానికి చెందిన గడ్డల యాదగిరి ఆలయ కమిటీ అన్నదాన సత్రానికి ఫ్యాన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో దేపల్లె అశోక్ గౌడ్, కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, మల్లేష్ యాదవ్ ,రమేష్,ఎంబడి అంజి యాదవ్ తదితరులు ఉన్నారు.

రైతు పక్షపాతి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్,ప్రభాతవార్త,మార్చి 20: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై గత ప్రభుత్వం ఎన్నోగొప్పలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకుందని,పదేళ్లపాటు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి ప్రభుత్వ అనుమతులు పొందడం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గొప్ప కృషికి నిదర్శనమని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ, దళిత నాయకుడు బాదేపల్లి సిద్ధార్థ కొనియాడారు. ప్రజల చిరకాల వాంఛ ఎమ్మెల్యే శంకర్ ద్వారా నెరవేరడం చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని వెంకట్‌రాంరెడ్డి అన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

కొడంగల్,మార్చి20 ప్రభాతవార: పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్,రత్నం పిలుపునిచ్చారు.గురువారం స్థానిక శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24 నుంచి కొనసాగనున్న బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేసి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపైపుర ప్రముఖులతో చర్చించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాడెద్దుల బండలాగుడుపోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణవాసులు రామకృష్ణారెడ్డి(రాంరెడ్డి),గోపాల్, రాకేష్, శ్రీనివాస్, చుక్కయ్య, శ్యాంసుందర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

స్వీట్ హౌస్,ఫ్యామిలీ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్, ప్రభాతవార్త,మార్చి20 : ప్రజలకునాణ్యమైన స్వీట్లు అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. పట్టణంలోని పరిగిరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ స్వీట్ హౌజ్, ఫ్యామిలీ దాబాను ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకుల్ఎమ్మెల్యే శంకర్‌ను ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం,నేతలుచెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, ప్రతాపనరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అనూప్ మరోటియా, మనీష్,సాయికృష్ణ,వెంకటయ్య, రాజు,భరత్,కిట్టు పాల్గొన్నారు.

అంబరాన్ని అంటిన సంబరాలు

తలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా డా,, బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి విజయోత్సవ ర్యాలీ ప్రారంభించారు అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సామాజిక ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ పూలమాల వేసి నివాళులర్పించారు. తలకొండపల్లి మండల మొట్టమొదటి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోపాల్ అన్న గారిని శాలువతో సత్కరించిన సర్పంచులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు, ఇది మంద కృష్ణ మాదిగ గారి పోరాట ఫలితం మరియు మాదిగ అమరవీరుల త్యాగఫలం. మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వములో పోరాడి సాధించుకున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తల విజయం.కావున ఎస్సీ వర్గీకరణ ద్వారా మంద కృష్ణమాదిగ సాధించిన ఈ విజయాన్ని ప్రతి ఇంటికి తెలియజేయాల్సిన బాధ్యత మఅందరి మీద ఉన్నది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాలనుంచి విచ్చేసినఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

ఘనంగా ఎద్దుల బండలాగుడు పోటీలు

తలకొండపల్లి మార్చ్ 20, ప్రభాతవార్త;తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో గురువారం నాడుఎద్దుల బండలాగుడు పోటీలు ఘనంగా నిర్వహించారు. దేవుని పడకల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ మాజీ సర్పంచ్ కాడ ముని శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించగా ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకుర్ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని పడకల గ్రామంలో ఆనవాయుతుగా ప్రతి సంవత్సరం ఎద్దుల బండి లాగుడు పోటీలు నిర్వహిస్తుంటారని గ్రామ ప్రజలు, మరియు ఇతర గ్రామాల ప్రజలు అధికంగా పాల్గొని వీక్షించడం అభినందనీయమని వారు కొనియాడారు. అనంతరం పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ అధినేత కాపు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జోగు రమేష్, మార్కెట్ కమిటీ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, స్వామి రమేష్ తదితరులున్నారు

మేకల బాధితుడికి ఎమ్మెల్యే శంకర్ ఆర్థిక సహాయం

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి20 : ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కొమ్ముగారి రామకృష్ణకు చెందిన 11 మేకలను ఈనెల 17న మధ్యాహ్నం కుక్కల దాడిలో మృత్యువాత పడ్డాయి. ఈ విషయాన్ని స్థానిక సీపీఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి కొంత ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందించారు. అదేవిధంగా రాష్ట్రం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి రాజు, కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీను నాయక్, ఈశ్వర్ నాయక్, బూర్గుల మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నేతలు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, జమ్మద్‌ఖాన్, శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, బాల్‌రాజ్ గౌడ్, అనిల్ తదితరులు ఉన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి అండ సిఎంఆర్ఎఫ్

ఎాచ్: సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న తిరుపతిరె

కొడంగల్,మార్చి20 ప్రభాతవార్త: పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.గురువారం స్థానిక కడా కార్యాలయంలో నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్,ఏ స్గీ తదితర మండలాలకు చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, పేద ప్రజలు అనారోగ్యంతో కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలంటే ఖర్చుతో కూడుకుందని,అలాంటిది సీఎం సహాయ నిధితో కార్పోరేట్ ఆసుపత్రులో చికిత్సపొందేఅవకాశం ఉంటుందని తెలిపారు .ఆనార్యోగంతో కార్పోరేట్ ఆసుపత్రులో చికిత్స పొందేందుకు పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని అన్నారు .కార్యక్రమంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్,వి కారాబాద్,నారాయణపేట జిల్లాల గ్రంథాలయ చైర్మేన్‌లు రాజేష్‌రెడ్డి,వార్ల విజయ్‌కుమార్,కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌కృష్ణంరాజు, దాము, అసీఫ్‌ఖాన్,కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రెడ్డి ,అవుటి శేఖర్,దోశ్యానాయక్, వెంకట్రావ్, హరి ,రఘువర్ధన్ రెడ్డి, మేకల రాజేష్‌అన్న కిష్టప్ప పాల్గొన్నారు.

కొడంగల్ తైబజార్ వేలం పాట

-రూ.12.70లక్షలకు దక్కించుకున్న నీలకంఠం

కొడంగల్,మార్చి20 ప్రభాతవార్త : కొడంగల్ మున్సిపాలిటీ తైబజార్ వేలం పాట పోటాపోటీగా కొనసాగింది.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన తైబజార్ వేలం పాటలో పట్టణానికి చెందిన పలువురు పోటీపడ్డారు.వేలం పాటలో అత్యధికంగా రూ.12.70లక్షలకు పట్టణానికి చెందిన నీలకంఠం దక్కించుకున్నాడు.గతేడాది కొడంగల్ మున్సిపాలిటీ తైబజార్ వేలం రూ.7.26లక్షలు పలుకగా ఈ ఏడాది అదనంగా రూ.5.44 లక్షల ఆదాయం లభించిందని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం అసిస్టేంట్ అంజనేయులు తదితరులు ఉన్నారు.
ఫోటోవార్త:కెడిఎల్ 2పిహెచ్: తైబజార్ వేలం పాట దక్కించుకున్న నీలకంఠంను సన్మానిస్తున్న మున్సిపల్ కమీషనర్

ఆర్థిక సాయం అందజేత

హవేలీ ఘనపూర్, మార్చి 20,ప్రభాతవార్త: మండల పరిధి బొగడ భూపతిపూర్ గ్రామానికి చెందిన కిష్టయ్య పూరిగుడిసె ప్రమాదవశాత్తు కాలి పోయింది. ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి పరామర్శించి వారికి ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం మరియు 5000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీకాంత్ గుడాల పోశెట్టి, సంజీవ్, జీవన్ రెడ్డి, సురేష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది

అర్హులందరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

మనూర్, మార్చి 20, ప్రభాతవార్త: గ్రామాల్లో అర్హులందరికి సంక్షేమ పథ కాలు అందచేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడి అన్నారు.గురువారం మండలంలోని దుదగొండలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయ లను అందిస్తుందన్నారు. దుదగొండ గ్రామం మీదుగా బోరంచ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజు, బ్రహ్మానందరెడ్డి, నాయకులు సిద్దారెడ్డి పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఇవో

చిన్నశంకరంపేట, మార్చి 20,ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి పుష్పవేణి తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలోని పరీక్షా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. మండల వ్యాప్తంగా చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మిర్జాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు వివరించారు. మొత్తం 428 మంది విద్యార్థులు పరీక్షలను రాయ నున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయం కంటే ముందే చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.26,31,708 చెక్కు అందజేత

పటాన్‌చెరు,మార్చి 20,ప్రభాతవార్త: గురువారం పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోలోని కిర్బీ పరిశ్రమలో 6 నెలల క్రితం అనా రోగ్యంతో కార్మికుడు శ్రీనివాస్ మృతి చెందాడు. దీంతో కార్మికుడు శ్రీనివాస్ కుటుంబానికి రూ. 2631,708 చెక్కును పరిశ్రమ ఉపాధ్యక్షులు రాజ మహేంద్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రాజయ్యలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి విఎస్ రాజు, మల్లేష్, నాగప్రసాద్, తలారి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, కవిత, పాల్గొన్నారు.

ధర్మగిరిలో అన్నదాన కార్యక్రమం

శంషాబాద్ మార్చి 20. ప్రభాతవార్త : శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శంషాబాద్‌మామిడిపల్లి మార్గంలో ఉన్న ప్రముఖ దేవాలయం శ్రీధర్మగిరి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్న దాన వితరణ చేశారు. సాయిబాబా దర్శనం కోసం మామిడిపల్లి సిఆర్పీఎఫ్ క్వార్టర్స్. జల్లపల్లి. కాటేదాన్ శంషాబాద్ పోచమ్మ గడ్డ. పెద్ద షాపూర్. నరుకుడ. షాద్నగర్ తదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పదని అన్నదాన కార్యక్రమానికి అందరూ సహకరించాలని శివ సాయి దత్తు కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్నదానాన్ని స్వీకరిస్తున్న భక్తులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవం

షాద్‌నగర్,ప్రభాతవార్త, మార్చి 20 : మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా కాల్చి దండోరా డప్పుల దరువులతో, ఆటాపాటలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లెపల్లి బాల్‌రాజ్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, నాగభూషణం మాదిగ, ఎర్రోళ్ల సురేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు నార్కుంట మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు సంగెం శ్రీనివాస్ మాదిగ, కర్రోళ్ల శివ శంకర్ మాదిగ, విర్యాల యాదగిరి మాదిగ, చందు మాదిగ, ఎల్లంపల్లి శ్రీను మాదిగ, ఆగిర్యాల హరీష్ మాదిగ, జోగు శ్రీశైలం మాదిగ, చెవిటోళ్ల కృష్ణ మాదిగ, కాకునూరు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య యాదవ్ ఆశీస్సులు తీసుకున్న శీలం శ్రీకాంత్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి20) : బీఆర్ఎస్‌వీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శీలం శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్

బిసి రిజర్వేషన్, ఎస్‌సి వర్గీకరణపై కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెద్దేముల్, మార్చి 20, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్, ఎస్‌సి వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదంతెలపడంపై కాంగ్రెస్‌శ్రేణుల సంబురాలు అంబరాన్ని అంటాయి. దీంతో గురువారం పెద్దేముల్ మండలకేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేమనోహర్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్‌శ్రేణులు పాలాభిషేకంచేశారు. ఈసందర్భంగా టిపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, సీనియర్ నాయకులు రామునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చినహామీలను దశలవారీగా నెరవేర్చుకుంటూ నూతన పథకాలకు కూడా శ్రీకారంచుడుతూ భవిష్యత్తుకాలంలో మరింత అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. బిసి రిజర్వేషన్, ఎస్‌సి వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యర్శి రామకృష్ణ, సభ్యులు కిరన్, సోషల్‌మీడియా ఇంచార్జ్ సంజీవ్‌విద్యాకర్, గ్రామవర్కింగ్‌ప్రెసిడెంట్ కోళ్ళ గోపాల్, గోపాల్, సునీల్, రాము, రాజు, సంజు శీను పాల్గొన్నారు.

బిజెపి అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌కు అభినందనల వెల్లువ

రాజ్‌భూపాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బిజెపి నాయకులు

శంషాబాద్, మార్చి 20, ప్రభాతవార్త:

రంగారెడ్డిజిల్లా భారతీయజనతాపార్టీ అధ్యక్షుడిగానియమితులైన పంతంగి రాజ్‌భూపాల్‌కు అభినందనలు వెల్లువలు వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా రూరల్‌విభాగం అధ్యక్షుడిగానియమితులైన రాజ్‌భూపాల్ ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని, రాజ్యసభసభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌ని కలిసి హైదరాబాద్ తిరిగి వచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముఖ్యనాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి బోకేలు అందజేశారు. జిల్లాపరిషత్ మాజీచైర్మన్ చేవెళ్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం తన అనుచరులతోకలిసి వచ్చి రాజ్‌భూపాల్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు శంషాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవేందర్‌పార్టీ ముఖ్యనాయకుడు కొండా పరమేష్‌గౌడ్, శీలం రవి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కులగణన బిల్లుల ఆమోదం చరిత్రాత్మకం

-కాంగ్రెస్ సీనియర్‌నేత వసుల బుచ్చయ్య

నందిగామ, మార్చి 20, ప్రభాతవార్త:

బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మకమైన విషయమని, దేశచరిత్రలో ఇలాంటిబిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణరాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారేనని నందిగామమండలం బండోనిగూడ కాంగ్రెస్ సీనియర్‌నేత వసుల బుచ్చయ్య కితాబిచ్చారు. బిసిలకు42శాతంరిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలోబిల్లులకు ఆమోదంతెలపడాన్ని హర్షించారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్‌లకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి క్రీడల్లో మేధా విద్యార్థులు

క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులు

షాద్‌నగర్, మార్చి 20, ప్రభాతవార్త:

మేధా హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థిని గుంటి ప్రవస్థి, 7వ తరగతి విద్యార్థి ఆంగోత్ ఇంద్రజ రాష్ట్రస్థాయి చౌక్‌బాల్ క్రీడలో రాణించి ఈనెల 20నుంచి 23వరకు సాయినగర్, షిరిడీ, మహారాష్ట్రలో నిర్వహించే 14వ జాతీయ చౌక్‌బాల్ జాతీయస్థాయి సబ్ జూనియర్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్లు జగన్మోహన్‌రెడ్డి, సుజాత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవిలు విద్యార్థినులను అభినందించారు. బాలికలను క్రీడలపట్ల ప్రోత్సహించిన తల్లిదండ్రులను, వ్యాయామ ఉపాధ్యాయులు సేవ్యానాయక్, శివకుమార్, సుభాష్‌లను పాఠశాలయాజమాన్యం,ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులకు సాయంత్రం విద్యుత్ సరఫరాచేయాలి

-చేవెళ్ల గ్రామానికి చెందిన కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి వినతి

రైతులకు విద్యుత్ సరఫరాచేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి

చేవెళ్ళ, మార్చి 20, ప్రభాతవార్త

క్యారెట్ రైతులకోసం ప్రతిరోజు సాయంత్రం రెండుగంటల పాటు విద్యుత్‌ను సరఫరాచేయాలని చేవెళ్లగ్రామానికిచెందిన కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి చేవెళ్ల విద్యుత్‌శాఖ ఎడిఇకి గురువారం వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల మండలపరిధిలోని గుండాల, రెఘడిఘణాపూర్ ఫీడర్‌ల పరిధిలోని గ్రామాల్లోని రైతులు ఎక్కువగా క్యారెట్, పూలు, కూరయగాయలు సాగు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్‌లో రైతులు ఎక్కువగా క్యారెట్ దిగుబడిలో భాగంగా క్యారెట్‌ను కడిగెందుకు ప్రతిరోజు సాయంత్రం 5గంటలనుండి 7 గంటలవరకు విద్యుత్‌ను సరఫరాచేస్తే రైతులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. క్యారెట్‌ను కడిగేందుకు విద్యుత్‌శాఖ అదికారులు రైతుల సౌకర్యార్థం గుండాలఫీడర్‌పరిధిలో విద్యుత్‌ను సరఫరాచేయాలని కోరారు. విద్యుత్‌ను సాయంత్రం వెళ సరఫరా చేయకపోవడం మూలంగా రైతులు మధ్యాహ్నం వేళ క్యారెట్‌ను కడుగడంతో వడదెబ్బతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వడదెబ్బకు రైతు జనార్దన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో అసుపత్రిలో చేరారన్నారు. రైతుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో సాయంత్రం విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు.

బిసి రిజర్వేషన్లు చరిత్రాత్మకం

-విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, మార్చి 20, ప్రభాతవార్త:

రైతులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న లక్ష్మీ దేవిపల్లిరిజర్వాయర్ కల త్వరలోనే సాకారం కాబోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధీమా వ్యక్తంచేశారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ 20 ఏళ్లుగా ఈరిజర్వాయర్‌కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఇక్కడ కుర్చీవేసుకొని మరీ పనిచేయిస్తానన్న మాజీముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్లలో కనీసం ఈప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ఒక్కసారి కూడా మాట్లాడలేదన్నారు. కానీ పాదయాత్రద్వారా ఇక్కడి పరిస్థితి స్పష్టంగా తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో సిఎం రేవంత్‌రెడ్డి ఈ రిజర్వాయర్‌కు పచ్చజెండా ఊపారని గుర్తుచేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు చేవెళ్ల, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. పాలమూరు ఐక్యవేదిక ద్వారా కన్వీనర్ రాఘవులు, స్థానిక నాయకులు చేసిన పోరాటం మంచి ఫలితాన్ని ఇచ్చిందని, వారి కృషిఫలితమే ఈరిజర్వాయర్ అని, స్థానికమీడియా ప్రతినిధుల సహకారంకూడా మర్చిపోలేనని పేర్కొన్నారు. ఇక్కడిప్రజలకు గతపాలకులు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఆశచూపి రాజకీయ లబ్ది పొందారని, ప్రజాప్రతినిధుల కుటుంబాలే బాగుపడ్డాయి తప్ప ఈప్రాంతం అభివృద్ధిచెందలేదన్నారు. ఈప్రాంతానికి సాగునీటి సమస్య తీర్చేందుకు చేసిన ప్రతి ప్రయత్నం నేడు ఫలించిందని అన్నారు. అదేవిధంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలులోకి తీసుకురావడం రాష్ట్రప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని స్పష్టంచేశారు.

పశువీర్య ఉత్పత్తి కేంద్రానికి రూ.21 కోట్లు...

ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఘనీకృత పశువీర్య ఉత్పత్తి కేంద్రాన్ని సంపూర్ణంగా అందుబాటులోకి తెచ్చేందుకు రూ.21కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించారు. గతంలో ఇక్కడికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు దీనిపై వినతి పత్రం అందించామని, ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరుచేశారని తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గతప్రభుత్వ హయాంలో ఈకేంద్రం నిర్మాణం జరిగినప్పటికీ పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించలేకపోయారని, అరకొర వసతులతో ఇబ్బందికరంగా ఉండడంవల్లనే అదనపు నిధులుతెచ్చి అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈసమావేశంలో మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, మండలపార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ రఘు, కృష్ణారెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, ఇబ్రహీం, గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

-అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 20, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ చౌదరిగూడ ఓయూ కాలనీలో నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలుజరుగుతున్నా మున్సిపల్‌టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఓయూకాలనీ అసోసియేషన్‌ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తెలిపారు. ఓయూ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఓయూకాలనీ సర్వేనెంబరు 751,752లో పలుచోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. వాటిలో కొందరు హెచ్‌ఎండీఏ నుండి తీసుకున్న అనుమతులు ఒకటి అయితే, నిర్మాణాలు మరోవిధంగా జరుగుతున్నాయని అన్నారు. భవన నిర్మాణాల్లో సెట్‌బ్యాక్‌లేకుండా నిర్మాణాలుచేపడుతున్నారని తెలిపారు. ఓయూ కాలనీ ప్లాట్‌నెంబర్లు 425,426లలో దాదాపు 400గజాలస్థలంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా, విషయాన్ని మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. బోరుబావి తవ్వడంలోసైతం ఎలాంటి అనుమతి పొందకుండానే ఇష్టానుసారంగా బోరుబావి తవ్వినట్లు పేర్కొన్నారు. అనుమతిపొందిన దానికంటే అధికంగా పై అంతస్తులు అక్రమంగానిర్మిస్తున్నారని ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమనిర్మాణదారులపై చర్యలుతీసుకోవాలని ఓయూకాలనీ ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కోరారు.

విద్యార్థులకు 30శాతం నిధులు కేటాయించాలి

-కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థుల ఆగ్రహం

షాద్‌నగర్ కూడలిలో ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేస్తున్న విద్యార్థులు

షాద్‌నగర్, మార్చి 20, ప్రభాతవార్త:

కాంగ్రెస్‌ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన నిధులు విద్యార్థులకు తీవ్రనిరాశను కలిగించిందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయకార్యదర్శి ఆకాష్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణకూడలిలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్నికలమేనిఫెస్టెలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 7.5 శాతంనిధులతో సరిపెట్టడం విద్యార్థులను మోసంచేయడమేనని ఆరోపించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 15నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు అలాగే ఉన్నాయని అన్నారు. విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం వల్ల విద్యా రంగంలో నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని, ఇది పాలనాపరమైన వైఫల్యాన్ని సూచిస్తుందని అన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించాలని డిమాండ్‌చేశారు.

ఈనిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యారంగ బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలుచేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కుమార్, శ్రీను, అరుణ్, ప్రకాష్, రాహుల్, సునీల్, గణేష్, పద్మ, అనూష, శ్రావణి, నికిత, నవ్య, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లు, ఎస్‌సీవర్గీకరణపై పావని హర్షం

ఘటకేసర్, మార్చి 20, ప్రభాతవార్త:

బిసిలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్‌సీ వర్గీకరణ బిల్లులకు రాష్ట్ర శాసనసభ ఆమోదించడం హర్షణీయమని ఘటకేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ అన్నారు. ఘటకేసర్‌లో గురువారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని బిసి, ఎస్‌సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించారని పేర్కొన్నారు. బిసిలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాలకు సంబంధించి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచడం, దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మాదిగకు ప్రయోజనం చేకూర్చేలా ఎస్‌సీలలోని 59ఉపకులాలను గ్రూపులుగా చేసి రిజర్వేషన్లు ఇవ్వడానికి అసెంబ్లీ ఏకగ్రీవంగా రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల ఆమె హర్షం వ్యక్తంచేశారు.

మజీద్‌పూర్‌ను సందర్శించిన ట్రాఫిక్ ఎసిపి

ట్రాఫిక్ నియంత్రణను సందర్శించి పరిశీలించిన మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి, సిఐ హనుమాన్‌గౌడ్, ఎస్ఐ, నాయకులు, తదితరులు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త:

మజీద్‌పూర్ గ్రామంలో బావర్చి చౌరస్తావద్ద ప్రతిరోజు సాయంత్రం సమయంలో అధికంగా వాహనాలు నిలపటంవల్ల గ్రామానికిచెందిన మహిళలకు, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తగుచర్యలు తీసుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డికి స్థానికులు ఫిర్యాదుచేయటంతో ఆయన సందర్శించి పరిశీలించారు. గురువారం శామీర్‌పేటమండలంలోని మజీద్‌పూర్‌లోని బావర్చి హోటల్ చౌరస్తాను మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి సందర్శించారు. బావర్చి మెయిర్‌రోడ్డు చౌరస్తావద్ద ప్రతిరోజు సాయంత్రంసమయంలో అత్యధికంగా వాహనాల నిలుపుదలవల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు నివారణ కోసం విచ్చేసిన ఏసిపి వెంకట్‌రెడ్డి ఆగ్రామపంచాయతీకార్యదర్శి వేణుగోపాల్‌కు వాహనాలు రోడ్డులోలేకుండా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలుసూచనలుచేశారు. ఈసందర్భంగా ఏసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మజీద్‌పూర్‌లో బావర్చిహోటల్‌ముందు, మెయిన్‌రోడ్డు రాజీవ్‌రహదారిన ద్విచక్ర వాహనాలు, కారులు నిలుపకుండ తగుచర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐ హనుమాన్‌గౌడ్‌ను, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆదేశించారు. రాజీవ్‌రహదారిన వెళ్లే వాహనదారులకు, మజీద్‌పూర్ నుంచి మెయిన్‌రోడ్డుకు వచ్చే వాహనాలకు ఇబ్బందికరంగా ప్రమాదకరంగా ఉన్న టేబుల్, కుర్చీలను, పార్క్‌చేసిన వాహనాలను తొలగించాలని, గ్రామరోడ్డుకు, రాజీవ్‌రహదారిన వాహనాలు నిలుపకుండ చర్యలు తీసుకోవాలని వారికి ఎసిపి వెంకట్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్‌గౌడ్, ఎస్ఐ పర్శరామ్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, నాయకులు కె.వెంకటేశ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదు



పదవీవిరమణచేసిన విమలాదేవిని సన్మానిస్తున్న మాజీచైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర, మార్చి 20, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీవిరమణ తప్పదని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు విమలాదేవి పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఉద్యోగాలలోకెల్ల ఉపాధ్యాయవృత్తి చాలాగొప్పదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఒక ఉపాధ్యాయవృత్తిమాత్రమే అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు రాములు,ఉపాధ్యాయులు వనజ,రాజ్యలక్ష్మీ, అరవింద్,వరమ్మ,శ్రీదేవి,సరిత, మాలోత్ పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ పరిధిలోనే పొన్నాల్ గ్రామం

-మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్



తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రంను అందజేసిన నాయకులు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం త్వరలో కొత్త మున్సిపాల్టీలు చేయనున్నందున పొన్నాల్ గ్రామం కొత్తగా ఏర్పడే అలియాబాద్ నూతన మున్సిపాల్టీ పరిధిలోనే ఉంటుందని, ఎలాంటి అపోహలు వద్దని, మూడుచింతలపల్లిలో విలీనం కాబోదని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టంచేశారు. ప్రస్తుతం శామీర్‌పేట మండల పరిధిలో ఉన్న పొన్నాల్ గ్రామం కొత్తగా ఏర్పడే మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో విలీనం కాబోతుందని ప్రచారం జరుగుతుందని అనటంతో దీనికి ఆయనస్పందించి పొన్నాల్‌గ్రామం ఇకకొత్తగా ఏర్పడేఅలియాబాద్ మున్సిపాల్టీపరిధిలోనే ఉంటుందని ఎలాంటి సందేహంలేదని వజ్రేశ్‌యాదవ్ స్పష్టంచేశారు. దీనికి సంబంధించి పొన్నాల్ గ్రామ నాయకులు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. సిఎంకు పంపిన లేఖలోనూ పొన్నాల్ గ్రామం అలియాబాద్‌పరిధిలోనే ఉండేలా పంపటం జరిగిందని ఆయన గ్రామనాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, మాజీ సర్పంచు బత్తిని సుకన్యసత్యనాయణగౌడ్, మాజీ ఉపసర్పంచు ఎం.రమేశ్, నాయకులు రఘు రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనంతరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఇఓకి సన్మానం

-పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నూతన విద్యాధికారి కమలాకర్‌ను సన్మానించిన ఉపాధ్యాయసంఘాల నాయకులు

శామీర్‌పేట, మార్చి 20, ప్రభాతవార్త:

శామీర్‌పేట మండల నూతన విద్యా అధికారిగా బాధ్యతలు చేపట్టిన కమలాకర్‌ను పలు ఉపాధ్యాయసంఘాల నాయకులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. శామీర్‌పేట మండల ఎంఇఓ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగ మాజీ మండల విద్యా అధికారి రిటైర్డ్ జె.వసంతకుమారి, జిల్లా పిఆర్‌టియు తెలంగాణ ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామిరెడ్డి, శామీర్‌పేట జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం డి.వేణు, వెంకటేశం, అదేవిధంగ టిఎస్‌యుటిఎఫ్ శామీర్‌పేట మండల అధ్యక్షులు తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి కుమార్, పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు మహేశ్, ప్రధానకార్యదర్శి గోపాల్, అసోసియేట్ అధ్యక్షులు రవీంద్రచారి, టియుటిఎఫ్ అధ్యక్షులు పి.రాజు, ఉపాధ్యాయులు రాజు, శంకర్‌నాయక్, చంద్రశేఖర్, సత్యం, పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగ నూతన ఎంఇఓ కమలాకర్ మాట్లాడుతూ మండలంలో విద్యాప్రగతికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి కృషిచేయాలని, పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించేవిధంగ విద్యా బోధనచేసి ప్రగతిని సాధించేలా చూడాలని సూచించారు. మండలంలో పాఠశాలల్లో పనితీరు మెరుగుపడేలా పర్యవేక్షణ ఉంటుందని అందరు సహకరించాలని ఎంఇఇ కమలాకర్ అన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు

-పదోతరగతి వార్షికపరీక్షలు ప్రశాంతంగా రాయాలి

రంగారెడ్డి అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:

పదోతరగతి వార్షికపరీక్షలురాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకావద్దని, ప్రశాంతవాతావరణంలో పరీక్షలురాసి ఉత్తమఫలితాలు సాధించాలని జిల్లావిద్యాశాఖాధికారి సుసీంద్రరావు సూచించారు. నేటి నుండి ప్రారంభంకానున్న పదోతరగతి వార్షికపరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. ఉదయం 9:30నుండి మధ్యాహ్నం 12:30గంటలవరకు జరిగేపరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 249 పరీక్షాకేంద్రాలలో15766మందివిద్యార్థులు పరీక్షరాయనున్నట్లు ఆయన తెలిపారు.

పరీక్ష విధానంలో మార్పులు...

ఈసారి పరీక్షవిధానంలో ప్రభుత్వం రెండుమార్పులు చేసింది. గతంలో మాదిరి గ్రేడింగ్ విధానంకాకుండా మార్కులను ప్రకటించనుంది. విద్యార్థులను ప్రతిభ వెల్లడికానుంది. మరొకటి ఆన్సర్‌షీట్ విడిగాకాకుండా 24పేజీలతో కూడిన బుక్‌లెట్ ఇవ్వనున్నారు. ఇది పూర్తయితేనే మరొకటి ఇస్తారని ఆయన తెలిపారు.

అరగంటముందే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలి...

విద్యార్థులు పాఠశాలలతో సంబంధంలేకుండా నేరుగా ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్నారు. అరగంటముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ప్రతిపరీక్షాకేంద్రానికి ఒక మహిళ,ఒక పురుష ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా ఉంటారన్నారు. ప్రతివిద్యార్థిని క్షుణంగా తనిఖీచేసినతర్వాతే పరీక్షాకేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. ఇక్కడ నియమించినసిబ్బందేకాకుండా రాష్ట్ర పరిశీలకులు కూడ వస్తారని అన్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయడంతోపాటు పరీక్షాకేంద్రంవద్ద 144సెక్షన్ అమలులో ఉంటుదన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వైద్యసిబ్బంది అందుబాటులో ఉండనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సెంటర్‌లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

అంగన్వాడీ పిల్లలను కంటికిరెప్పలా కాపాడాలి

-మహిళాశిశుసంక్షేమం,దివ్యాంగ,వయోవృద్ధులశాఖ ప్రధానకార్యదర్శి అనితారామచంద్రన్

సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న మహిళాశిశుసంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధులశాఖ ప్రధాన కార్యదర్శి అనితారామచంద్రన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, ప్రభాతవార్త:

అంగన్వాడీ పిల్లల ను కంటికిరెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మహిళాశిశుసంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధులశాఖ ప్రధానకార్యదర్శి అనితారామచంద్రన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అంగన్వాడీకేంద్రాల నిర్వహణ, పిల్లల అంగవైకల్యం, తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, సఖి, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బందితో ప్రధానకార్యదర్శి సమావేశం నిర్వహించి సమీక్షచేశారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ, అంగన్వాడీపిల్లల ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లల ను వారితల్లిదండ్రులతో మాత్రమే పంపించాలని, కుటుంబసభ్యులు కానివారితో పిల్లలను పంపించకూడదని ఆమెసూచించారు. పిల్లలజీవితాలు మెరుగుపర్చేందుకు బృహత్తర కార్య క్రమాన్ని తీసుకొని శారీర